క్లుప్తంగా

ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు



ప్రజా రక్షణభేరి పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు తీసుకువెళ్లనున్నట్లు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.మోహనరావు తెలిపారు. ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ప్రచార పోస్టర్లు ఎచ్చెర్లలో బుధవారం విడుదల చేశారు. నవంబర్ 2న మందసలో ఈ యాత్ర ప్రారంభమవుతుందని, 3న చిలకపాలెం వస్తుందన్నారు. నవంబర్ 15న విజయవాడలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మన్నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ధర్మాన పరామర్శ



మోహన్‌ను పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరానికి చెందిన కళింగ కోమటి సంఘం కార్యదర్శి వైశ్యరాజు మోహన్‌కు ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న రెవెన్యూశాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం మోహన్ ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట కళింగ కోమటి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోణార్క్ శ్రీను, నగర అధ్యక్షుడు ఉన్న నాగరాజు, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి శిమ్మ రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ అందవరపు రామారావు, దళిత జేఏసీ నాయకుడు కంఠ వేణు, వైశ్యరాజు వేణు ఉన్నారు.

ఘనంగా మహాపూర్ణాహుతి



పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పాండ్రంగి వీధిలోని కామాక్షి పీఠంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం మహాపూర్ణాహుతిని నిర్వహించారు. పీఠం నిర్వాహకులు వేదుల వెంకటరమణ శర్మ, సూర్యనారాయణ శర్మల ఆధ్వర్యంలో విష్ణు వేద మంత్రాలతో మహాపూర్ణాహుతి జరిగింది. అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు, పసుపు కుంకుమలతో అర్చనలు చేశారు. భక్తులచే లలితాసహస్రనామ పారాయణలు జరిగాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

విజయగణపతికి దీపారాధన



దీపాలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో స్వామివారికి అష్టోత్తర శత దీపారాధనలు బుధవారం జరిగాయి. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యగణేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులు దీపాలను వెలిగించారు.

మహాలక్ష్మికి అభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని కోదండరామాలయంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారికి దసరా పూజల అనంతరం వచ్చే ఏకాదశి సందర్భంగా బుధవారం అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు చేసి అలంకరణ చేశారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



జి.సిగడాం: గెడ్డకంచరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: ప్రజల ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని గెడ్డకంచరాం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగుల ఇంటికి వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దారబోయిన రెయిమ్మ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పిటిసి సభ్యులు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు పరశరాపు మంగమ్మ, ఎంపీడీఓ నిశ్చల, వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

రణస్థలం: ప్రజారోగ్యానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని నారువ గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు పాతర్లపల్లి పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణచైతన్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు వైద్యం అందుతుందన్నారు. 342 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యుడు కృష్ణచైతన్య తెలిపారు. 14 మందికి ఆరోగ్యశ్రీ రిఫర్ చేశామన్నారు. 70 మందికి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు అందించామన్నారు. 16 మందికి కంటి శస్త్రచికిత్సల కోసం శ్రీకాకుళం రిఫర్ చేశామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, సర్పంచ్ కాటుకుని దేవి, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, పిల్ల ఆనందరావు పాత్రుడు, మైలపల్లి కామరాజు, నాయకులు పాల రామసూరి, పాల రాము, ఆర్.ఎస్.రెడ్డి, అళ్ల అసిరయ్య, నిద్రబంగి సత్యం పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాకుళం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు కోరారు. తండేవలస గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. వైద్య శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించడంతోపాటు మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, స్థానిక సర్పంచ్ పొన్నాన కూర్మారావు, ఎంపీటీసీ సభ్యుడు బెండు సంజీవరావు, నాయకులు గంగు నరేంద్రకుమార్, ఓటుపల్లి క్రిష్ణ, ఎంపీడీవో రఘు, ఈవోపీఆర్డీ రమేష్, పంచాయతీ సెక్రటరీ సుప్రజ పాల్గొన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గత పాలకులు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసేవారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. శ్రీకాకుళం నగరంలోని సీపన్నాయుడుపేట, ఏడురోడ్ల జంక్షన్ హెడ్ పోస్టాఫీసు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పార్టీ నాయకుడు మండవల్లి రవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ.. మానవ జీవితంలో అత్యంత ప్రధానమైనది వైద్యమన్నారు. అటువంటి వైద్యాన్ని ఇంటి వద్దకే నేరుగా తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజల వద్దకే పాలన, ప్రజల వద్దకే వైద్యాన్ని చేరువ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో సీపాన రామారావు, వైద్యులు, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



రణస్థలం: నారువలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



శ్రీకాకుళం రూరల్: పోషకాహార కిట్లను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

ఘనంగా దుర్గామాత నిమజ్జనం ఊరేగింపు



దుర్గమ్మను ఊరేగిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గోల్కొండరేవు రోడ్డులో ఉన్న ఉమాజీవేశ్వరస్వామి దేవాలయం (బోడెమ్మ కోవెల)లో దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గామత విగ్రహాన్ని నాగావళి నదిలో నిమజ్జనం చేశారు. ముందుగా పదిరోజులుగా రంగాభట్ల శ్రీనివాస శర్మ, ముక్కవిల్లి సూర్యప్రకాశ శర్మ, మండెన్న లక్ష్మీనారాయణ శర్మల ఆధ్వర్యంలో జరిగిన మహాచండీ హోమం మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం బోడెమ్మ కోవెలనుంచి పాతబస్టాండు మీదుగా, ఏడురోడ్ల కూడలి నుంచి గుడివీధి కోటేశ్వరస్వామి ఆలయ రేవు వద్దకు విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నదిలో నిమజ్జనం చేశారు. అర్చకులు గంధం వెంకటరావు, ఉమామహేశ్వరరావుల పర్యవేక్షణలో కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు, బి.వెంకటరావు, టి.చంద్రశేఖర్, టి.ఇ.రవీంద్ర, సీహెచ్ గాంధీ, బి.రవిరెడ్డి, రాయి చంద్రశేఖర్, వై.ప్రసాద్, బి.కృష్ణ, జి.కొర్లయ్య, బుర్లె రమణమ్మ పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర



జే.ఆర్.పురంలో దుర్గాదేవి శోభాయాత్ర

రణస్థలం: మండలంలోని జే.ఆర్.పురం, పైడిభీమవరం, కొండములగాం, నగరప్పాలెం, రణస్థలం తదితర గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం దేవీ శోభాయాత్ర పూర్తిచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల దేవుళ్ల వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పోలీసులు ప్రజాసేవకులు



పోలీస్ విధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పోలీసులు ప్రజాసేవకులని ఎచ్చెర్ల ఎస్‌ఐ వి.సత్యనారాయణ అన్నారు. ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌లో బుధవారం అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. ఎఫ్‌ఐఆర్ నమోదు, ఫిర్యాదుల స్వీకరణ, నేర నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలు తెలియజేశారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు శ్రీనివాసరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

రంగనాథునికి అష్టోత్తర పుస్తకార్చన



స్వామివారికి పుస్తకార్చన చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణానికి చెందిన కాశిని వెంకటేశ్వరరావు రచించిన శ్రీరంగనాథ శరణం పుస్తకాన్ని కడప జిల్లా పులివెందులలోని 16వ శతాబ్దంనాటి రంగనాథస్వామికి అష్టోత్తర పుస్తకార్చనలు బుధవారం నిర్వహించారు. ఈ విషయాన్ని ఆయన తెలిపారు. పుస్తకాలను భక్తులకు విరతణ చేసేందుకు ఆలయ అర్చకులు కృష్ణరాజేష్‌శర్మ, జయసింహలకు అందజేశామన్నారు. ఈ పుస్తకంలో 108 ఆలయాలను, పంచలింగ క్షేత్రాల విశేషాలను ఆరాధన స్తోత్రాలను పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్



ఓపెన్‌హౌస్ నిర్వహిస్తున్న సీఐ సన్యాసినాయుడు

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నారాయణ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో సీఐ లెంక సన్యాసినాయుడు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పోలీసు అమరవీరుల స్మారకోత్సవాల్లో భాగంగా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని సీఐ చెప్పారు. పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్‌లో భాగంగా సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, రైటర్ల విధులు, రికార్డుల మెయింటెనెన్సు తదితర వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

తపాలా ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న తపాలా ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: కేంద్ర ప్రభుత్వం తన పరిధిలో ఉన్న ఇతర అన్ని సంస్థల ఉద్యోగులకు బోనస్ ప్రకటించి తమకు మాత్రం ప్రకటించకపోవడం దారుణమని తపాలా ఉద్యోగులు ధ్వజమెత్తారు. ఎన్ఎఫ్‌పీఈ (న్యూ ఢిల్లీ) కేంద్ర సంఘం పిలుపుమేరకు బుధవారం శ్రీకాకుళం ప్రధాన తపాలా కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్‌పీఈ జిల్లా కన్వీనర్ గణపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2020 నుంచి బోనస్ ఇవ్వకుండా వేధిస్తోందన్నారు. పోస్టుమేన్ సంఘం నాయకుడు బాబూరావు మాట్లాడుతూ పోస్టల్ ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏఈ ఉద్యోగుల సంఘం నాయకులు గురన్న, పోస్టల్ సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, యు.వి.రమణ, పాత్రో, సురేష్, శివప్రసాద్, గౌరీ, జయప్రకాష్, మల్లేష్ పాల్గొన్నారు.

ఇజ్రాయిల్‌కు కేంద్రం మద్దతు తగదు

శ్రీకాకుళం అర్బన్: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి చేసి చిన్నారులు, పసిపిల్లల ప్రాణాలు తీస్తుంటే ఇజ్రాయిల్‌కు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మద్దతు తెలపడం దారుణమని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలోని ఇందిరా విజ్ఞానభవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని వస్తువులపై మాత్రమే జీఎస్టీ విధించగా.. ప్రస్తుత మోదీ ప్రభుత్వం మూడు వేల వస్తువులపై జీఎస్టీ విధించడం దారుణమన్నారు. కొత్త విద్యావిధానం ద్వారా ఓబీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. సమావేశంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు, డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు తెరుచుకోనున్న కళాశాలలు

శ్రీకాకుళం న్యూకాలనీ: దసరా సెలవుల అనంతరం గురువారం కళాశాలలు పునఃప్రారంభం కానున్నాయి. జూనియర్ కళాశాలలకు ఈ నెల 19 నుంచి 25వ తేదీ వరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే డిగ్రీ కళాశాలలు కూడా గురువారమే రీఓపెన్ కానున్నాయి. కాగా దసరా సెలవుల అనంతరం జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 నుంచి 24వ తేదీ వరకు సెలవులు ప్రకటించిన విషయం విదితమే.

నేటినుంచి షిర్డీసాయి సామూహిక పారాయణలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని విశాఖ–బీ కాలనీలో ఉన్న షిర్డీసాయి మందిరం ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి నవంబర్ రెండో తేదీ వరకు సాయినాథుని సచ్చరిత్ర పారాయణ నిర్వహిస్తున్నట్లు సేవా సత్సంగ్ నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఇందులో భాగంగా గురువారం బాదుర్లపేట సాయిగిరి నుంచి విశాఖ–బీ కాలనీలోని మందిరం వరకు ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజల చెంతకు పరిపాలన



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- మంత్రి ధర్మాన ప్రసాదరావు
- దువ్వుపేటలో ప్రభుత్వ భవనాలు ప్రారంభం

గార: ప్రజల చెంతకే ప్రభుత్వ పాలనను తీసుకువచ్చామని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పరిపాలనలో మార్పులను గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేజర్ పంచాయతీ శ్రీకూర్మంలోని దువ్వుపేట సచివాలయం పరిధిలో ఎంపీపీ గొండు రఘురామ్ ఆధ్వర్యంలో సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా.. నిష్పక్షపాతంగా వర్తింపజేస్తున్నామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో 2.3 లక్షల కోట్ల రూపాయలను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందించామన్నారు. గతంలో ఏదైనా పని కావాలంటే మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు గ్రామంలోనే అన్ని ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, శయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, సర్పంచ్ గోరు అనిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, జేసీఎస్ అధ్యక్షుడు కొయ్యాన నాగభూషణం, నాయకులు అందవరపు బాలకృష్ణ, ఊట అప్పలనాయుడు, అరవల రామకృష్ణ ఉన్నారు.

27న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



మాట్లాడుతున్న ఎస్‌డీసీ మురళీకృష్ణ

రణస్థలం: ఈ నెల 27వ తేదీన ముసాయిదా ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమగ్ర ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. సిద్ధమైన ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలను అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు స్వీకరిస్తామని తెలిపారు. 18 ఏళ్లు నిండినవారికి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి ఓట్ల తొలగింపు ఉంటుందే తప్ప.. ఎవరు చెప్పినా తొలగించకూడదన్నారు. సున్నా డోర్ నంబర్ ఉంటే తప్పనిసరిగా సరైన డోర్ నంబర్ వచ్చేలా మార్పులు చేయాలని సూచించారు. రణస్థలం, ఎచ్చెర్ల, జి.సిగడాం, లావేరు తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, దిలీప్ చక్రవర్తి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. సంతసీతారంపురంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం యూనిట్‌గా పలు భవనాల నిర్మాణం జరిగాయన్నారు. ప్రతి గ్రామంలో సైతం స్వపరిపాలన అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల స్వరూపాన్ని మార్చారన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, స్థానిక సర్పంచ్ దుంప అప్పయ్యమ్మ, నాయకులు దుంప చిన్నారెడ్డి, బెండు రామారావు, మురళీధర్‌బాబా, అంబటి రాంబాబు, బగ్గు రాజారావు, జీరు రామారావు, కొత్తకోట సూర్యారావు, తహసీల్దార్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ డీఈ సీతంనాయుడు, జేఈ సూర్యచంద్ర, ఏఓ సురేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర ప్రగతి

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

రణస్థలం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన తరువాత రాష్ట్ర ప్రగతి ఏలా మారిందో అనే విషయాన్ని ప్రజలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్పష్టంగా తెలియజెప్పాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమైయ్యే ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణుల ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలన్నారు. నాలుగు మండలాల్లో పల్లె నిద్ర, పార్టీ శ్రేణులతో భోజనం, సీఎం జగన్ ఈ నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ వలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు హాజరుకావాలన్నారు. అందరి నాయకులను సమన్వయం చేసుకునే బాధ్యత ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టొంపల సీతారాం, చిల్ల వెంకటరెడ్డి, మహంతి పెదరామినాయుడు, లంకలపల్లి ప్రసాద్, రొక్కం బాలకృష్ణ, మీసాల సీతంనాయుడు, మీసాల శ్రీనివాసరావు, దన్నాన రాజినాయుడు,
మూగి శ్రీరాములు, ముద్దాడ శంకర్, మీసాల వెంకటరమణ, కాయల రమణ, డోల రమణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.